18-02-2024 ప్రాత:మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్ దాదా" రివైజ్ 31-12-98 మధువనం

"ధైర్యము ఆధారంగా స్వయాన్ని శ్రమ నుండి ముక్తులుగా, సదా విజయులుగా అనుభవము చెయ్యండి"

ఈ రోజు నవయుగ రచయిత అయిన బాప్ దాదా తమ అతి స్నేహీ, సదా సహయోగీ మరియు అతి సమీపమైన పిల్లలకు నవ యుగము, కొత్త జీవితము మరియు కొత్త సంవత్సరము కొరకు అభినందనలను తెలిపేందుకు వచ్చారు. నలువైపులా ఉన్న పిల్లలు అతి స్నేహముతో బాప్ దాదాను మనసులో సమ్ముఖంగా ఉంచుకుని అభినందనలను స్వీకరిస్తున్నారు. బాప్ దాదా పిల్లలలో కొత్త సంవత్సరము యొక్క ఉల్లాస-ఉత్సాహాలను చూసి హర్షిస్తున్నారు. మెజారిటీ పిల్లలలో, దూరంగా కూర్చున్నవారిలోనైనా, సమీపంగా కూర్చున్నవారిలోనైనా, అందరి మనసులలో - ఈ సంవత్సరములో నవీనతను చేసి చూపిస్తాము అన్న ఉల్లాస-ఉత్సాహాలే ఉన్నాయి. స్వ పరివర్తనలోనైనా, సేవా సఫలతలోనైనా, ప్రతి ఆత్మను శుభ భావన, శుభ కామనలతో పరివర్తన చెయ్యటంలోనైనా ఉల్లాసమూ బాగుంది, ఉత్సాహము కూడా చాలా బాగుంది. వాటితోపాటు ధైర్యము కూడా యథాశక్తిగా ఉంది. బాప్ దాదా ధైర్యము కల ఇటువంటి పిల్లలకు ఒక్క సంకల్పానికి పదమాల రెట్ల సహాయాన్ని తప్పకుండా అందిస్తారు. అందుకే ధైర్యముతో సదా ముందుకు వెళ్తూ ఉండండి. ఎప్పుడూ కూడా స్వయం పట్ల గాని లేక ఇతర ఆత్మల పట్ల గాని ధైర్యాన్ని తగ్గనివ్వకండి ఎందుకంటే ఈ నవ యుగము ఉన్నదే ధైర్యాన్ని ఉంచడం ద్వారా ఎగిరే యుగము, వరదానీ యుగము, పురుషోత్తమ యుగము, డైరెక్టుగా విధాత ద్వారా సర్వ శక్తులు వారసత్వముగా సహజముగా ప్రాప్తించే యుగము, అందుకే ఈ యుగము యొక్క మహత్వాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. ఏ కార్యాన్ని ప్రారంభిస్తున్నా సరే, అది స్వ పురుషార్థమైనా, విశ్వ సేవ అయినా, సదా ధైర్యము మరియు బాప్ దాదా సహాయముతో ఈ నిశ్చయము తప్పకుండా ఉంటుంది, అదేమిటంటే - స్వ పురుషార్థంలో మరియు సేవలో సఫలత ఉండనే ఉంది, ఇది అవ్వాల్సిందే, అసంభవము సంభవము అవ్వాల్సిందే ఎందుకంటే ఈ యుగము సఫలతా యుగము, అసంభవము సంభవమయ్యే యుగము. అందుకే అవుతుందా, అవ్వదా, ఎలా అవుతుంది అన్న ఇలాంటి ప్రశ్నలు ఈ యుగములో బ్రాహ్మణ ఆత్మలైన మీ కొరకు లేనే లేవు. బ్రాహ్మణుల జన్మపత్రిలో - సఫలత మీ జన్మ సిద్ధ అధికారము అని ఉంది. అధికారీ ఆత్మలు ఇలా ఆలోచించాల్సిన అవసరమే లేదు. వారసత్వము లభించాల్సిందే. కనుక కొత్త సంవత్సరములో ఈ విశేష స్మృతిని ఇమర్జ్ చేసుకోండి - అన్ని వైపుల నుండి సఫలత అనేది శ్రేష్ఠ బ్రాహ్మణ ఆత్మనైన నా అధికారముగా ఉండనే ఉంది. ఈ నిశ్చయముతో, ఆత్మిక నషాతో ఎగురుతూ వెళ్ళండి (అభిమానముతో కూడిన నషా కాదు, ఆత్మిక నషా). నిశ్చయ బుద్ధి కలవారు సదా ప్రతి కార్యములో విజయులుగా ఉండనే ఉంటారు. ఇటువంటి నిశ్చయబుద్ధి కల బ్రాహ్మణ ఆత్మల మస్తకముపై విజయానికి చెందిన భాగ్యరేఖ సదా ఉండనే ఉంది. విజయీ తిలకము సదా మస్తకముపై మెరుస్తూ ఉంది. అందుకే ఈ సంవత్సరాన్ని సదా విజయీ సంవత్సరముగా అనుభవం చేస్తూ వెళ్ళండి. ఇటువంటి నిశ్చయము మరియు నషా ఉన్నాయా? డబుల్ విదేశీయులకు ఉన్నాయా? డబుల్ విదేశీయులు తెలిపేవారు (అందరూ చేతులు ఊపారు) చాలా మంచిది. తిలకము కనిపిస్తూ ఉంది. భారతవాసులైతే ఉన్నదే భాగ్యవంతులుగా, ఎందుకని? భారత్ యొక్క భూమియే భాగ్యవంతమైనది. అందుకే విదేశీయులైనా, భారతవాసులైనా ఇరువురూ భాగ్యవిధాత పిల్లలే, కనుకనే బ్రాహ్మణ పిల్లలు ప్రతి ఒక్కరూ విజయులు. కేవలం ధైర్యాన్ని ఇమర్జ్ చేయండి. మీలో ధైర్యము ఇమిడి ఉంది ఎందుకంటే మీరు మాస్టర్ సర్వశక్తివంతులు. అలానే ఉన్నారు కదా? (అందరూ చేతులూపుతున్నారు) చేతులైతే చాలా బాగా ఊపుతారు. ఇప్పుడు మనసు ద్వారా కూడా సదా ధైర్యమనే చేతిని ఊపుతూ ఉండండి. బాప్ దాదాకు సంతోషంగా ఉంది, గర్వంగా ఉంది - నా ఒక్కొక్క బిడ్డ అనేక సార్లు యొక్క విజయులు అని. ఒక్కసారి కాదు, మీరు అనేక సార్లు యొక్క విజయీ ఆత్మలు. కావున ఎప్పుడూ - ఏమవుతుందో తెలియదు అని ఆలోచించకండి. ఏమవుతుందో ఏమో అన్న ఈ మాటను ఎప్పుడూ తీసుకురాకండి. విజయము ఉంది మరియు సదా ఉంటుంది. అందరూ పక్కాగా ఉన్నారా? చాలా మంచిది. ఇప్పుడు మళ్ళీ అక్కడికి వెళ్ళి - దాదీలు, బాబా, మాయ వచ్చేసింది అని ఇటువంటి బలహీన సమాచారాన్ని వ్రాయకండి, ఇలా వ్రాయకండి. మీరు మాయాజీతులు. మేము అవ్వకపోతే ఇంకెవరు అవుతారు, ఈ ఆత్మిక నషాను ఇమర్జ్ చేసుకోండి. వేరే-వేరే కార్యాలలో మనసు మరియు బుద్ధి బిజీ అయిపోతాయి కదా, అప్పుడు నషా మర్జ్ అయిపోతుంది. కానీ మధ్యమధ్యలో చెక్ చేసుకోండి - కర్మలు చేస్తున్నప్పుడు కూడా ఈ విజయము యొక్క ఆత్మిక నషా ఉంటుందా? నిశ్చయము ఉన్నట్లయితే నషా కూడా తప్పకుండా ఉంటుంది. నిశ్చయానికి గుర్తు నషా మరియు నషా ఉన్నట్లయితే తప్పకుండా నిశ్చయము ఉంటుంది.

రెండింటికీ సంబంధము ఉంది. అందుకే ఇప్పుడు ఈ 99 సంవత్సరంలో మీ నషాను సదా ఇమర్జ్ రూపంలో ఉంచుకోండి, అప్పుడు పొరపాట్లు లేనివారిగా అయిపోతారు. పొరపాట్లూ ఉండవు, శ్రమ ఉండదు. బాప్ దాదా ఇంతకుముందు కూడా చెప్పారు - పిల్లలు శ్రమ పడడాన్ని చూస్తే, యుద్ధము చెయ్యడాన్ని చూస్తే, పిల్లలు ఆ విధంగా శ్రమించడం బాబాకు మంచిగా అనిపించదు, అందుకే ఈ కొత్త సంవత్సరాన్ని ఎలా జరుపుకుంటారు? ముక్తి సంవత్సరాన్ని జరుపుకున్నారు. నెగెటివ్ ను, వ్యర్థాన్ని సమాప్తము చేసినట్లయితే ఈ సంవత్సరము ఆటోమేటిక్ గా శ్రమ నుండి ముక్తులుగా అయ్యే సంవత్సరంగా అవుతుంది. అందరూ ఆనందంలో ఉండేవారు, అంతేకానీ శ్రమించేవారు కారు. ఆనందం మంచిగా అనిపిస్తుందా లేక శ్రమ మంచిగా అనిపిస్తుందా? ఆనందం మంచిగా అనిపిస్తుంది కదా? కనుక ఈ సంవత్సరము మనసులో, సంకల్పాలలో కూడా శ్రమ నుండి ముక్తులుగా ఉండాలి.

మేము ఇప్పటి నుండి 108 మాలలోకి తప్పకుండా వస్తాము అని బాప్ దాదా వద్దకు పిల్లల నుండి ధైర్యంతో కూడిన మంచి-మంచి ఉత్తరాలు, చీటీలు వచ్చాయి. చాలామంది నుండి ఉల్లాసముతో కూడిన మంచి-మంచి ఉత్తరాలు కూడా వచ్చాయి మరియు ఆత్మిక సంభాషణలో కూడా చాలామంది బాప్ దాదాకు తమ నిశ్చయము మరియు ధైర్యము గురించి మంచి సమాచారాన్ని ఇచ్చారు. బాప్ దాదా ఇటువంటి పిల్లలకు చెప్తున్నారు - బాబా మీ అందరి గతానికి బిందువు పెట్టేసారు, అందుకే గతం గురించి ఆలోచించకండి, ఇప్పుడు ఏ ధైర్యాన్ని అయితే ఉంచారో, ఆ ధైర్యము మరియు సహాయముతో ముందుకు వెళ్తూ ఉండండి. విదేశీయులైనా, భారతవాసులైనా కొత్త సంవత్సరములోని కొత్త ఉల్లాసము గురించి కూడా చాలా మంచి-మంచిగా వ్రాసారు, బాప్ దాదా ఇటువంటి పిల్లలకు ఇదే వరదానాన్ని ఇస్తున్నారు - ఈ ధైర్యములో, నిశ్చయములో, నషాలో అమర భవ. అమరులుగా ఉంటారు కదా! డబుల్ విదేశీయులు అమరులుగా ఉంటారా? భారతవాసులు కూడా ఉంటారు కదా? భారత్ అయితే నంబరు తీసుకోవాల్సిందే.

కొత్త సంవత్సరాన్ని ఎలా జరుపుకుంటారు? ఒకటేమో కానుకలను ఇస్తారు మరియు రెండు గ్రీటింగ్స్ (అభినందనలు) ఇస్తారు. మిఠాయిలు బాగా తింటారు, తినిపిస్తారు. చాలా బాగా ఆడుతారు-పాడుతారు. కనుక మీరు కేవలం 12 గంటల తరువాత వచ్చే ఒక్క రోజును మాత్రమే కొత్త సంవత్సరముగా జరుపుకోవటం కాదు, కానీ బ్రాహ్మణ పిల్లల కొరకు ఈ కొత్త యుగములో ప్రతి ఘడియ కొత్తదే, ప్రతి శ్వాస కొత్తదే, ప్రతి సంకల్పము కొత్తదే, అందుకే సదా పూర్తి సంవత్సరమంతా, ఒక రోజు కాదు, ఒక వారము కాదు, ఒక నెల కాదు, నాలుగు నెలలు కాదు, ఎనిమిది నెలలు కాదు, మొత్తం పన్నెండు నెలలూ సదా ఒకరికొకరు దిల్ ఖుష్ మిఠాయిని పంచుకుంటూ ఉండాలి. పంచుతారు కదా? దిల్ ఖుష్ మిఠాయిని పంచడం వస్తుందా? అందరూ తెలివైనవారు. అయితే దిల్ ఖుష్ మిఠాయిని పంచండి. ఒకవేళ ఎవరైనా మీ దిల్ ఖుష్ మిఠాయిని వారి స్వభావం కారణంగానో, సంస్కారం కారణంగానో, సమస్య కారణంగానో స్వీకరించకపోయినా కానీ మీరు బాధపడకండి. మీరు పంచారు, మీరు ఆజ్ఞాకారులుగా అయిన చార్టు బాప్ దాదా వద్ద జమ అయ్యింది. నేనైతే దిల్ ఖుష్ మిఠాయిని తినిపించాను కానీ వారైతే కోప్పడ్డారు కదా అన్నదానిని చూడకండి. ఏమీ ఫర్వాలేదు, వారికి రహస్యం తెలియదు కదా, అందుకే కోప్పడ్డారు. మీకైతే రహస్యం తెలుసు కదా! కనుక వారు కర్మల ఖాతాకు లేదా సమస్యకు వశమై ఉన్నారు అనే రహస్యం కూడా తెలుసుకోండి. మీరు ఆజ్ఞాకారులుగా అవ్వండి. సరేనా! ఆజ్ఞాకారులుగా అవ్వాలి కదా! ఇక్కడైతే 'అలాగే' అని చాలా బాగా అంటారు. మీరు ఇక్కడ చూసినట్లయితే - చేతులు కూడా చాలా బాగా ఊపుతారు, సంతోషపరుస్తారు, తల కూడా ఊపుతారు, చేతులు కూడా ఊపుతారు. కానీ బాప్ దాదా అయితే పిల్లలు ప్రతి ఒక్కరి విషయంలోనూ సదా సంతోషంగా ఉంటారు. 'నా బిడ్డ' అని అన్నప్పుడు, వారు ఎవరైనా సరే, ఎలా ఉన్నా సరే, తండ్రి అయితే చూసి తప్పకుండా సంతోషిస్తారు. బాబా ప్రతిజ్ఞ చేసారు - ఎలాగైనా సరే యోగ్యముగా తయారుచేసి నాతో పాటు తప్పకుండా తీసుకువెళ్ళాల్సిందే. నాతో పాటు రావాలి కదా? నాతో పాటు రావటానికి సిద్ధంగా ఉన్నారా? అందరూ సిద్ధంగా ఉన్నారా? ఎవర్రెడీనేనా? అచ్ఛా, ఎవర్రెడీగా కూడా ఉన్నారు, చాలా మంచిది. ఎవర్ హ్యాపీగా కూడా ఉన్నారా? మరి మాయ వచ్చినప్పుడు? అప్పుడు మనసులో - బాబా, మాయ వచ్చింది, మాయ వచ్చింది అని కొద్దికొద్దిగా ఆర్తనాదాలు చేస్తారా? ఆర్తనాదాలు చేయకండి, స్వయాన్ని ఎగిరేలా చేసుకోండి. మాయ కింద ఉండిపోయి మీరు పైకి ఎగిరిపోతే మాయ చూస్తూ ఉండిపోతుంది. అచ్ఛా. కావున సంతోషంలో నాట్యం చేస్తూ కూడా ఉండండి మరియు దిల్ ఖుష్ మిఠాయిని పంచుతూ కూడా ఉండండి. అలాగే మీ సంబంధ-సంపర్కములోకి ఎవరు వచ్చినా వారికి ఏదో ఒక కానుకను ఇవ్వండి, ఎవ్వరూ ఖాళీ చేతులతో వెళ్ళకూడదు. ఏ కానుకను ఇస్తారు? మీ వద్ద కానుకలైతే చాలానే ఉన్నాయి. కానుకల స్టాక్ ఉందా? కనుక ఇవ్వటములో పిసినారులుగా అవ్వకండి, ఇస్తూ వెళ్ళండి. విశాల హృదయులుగా అవ్వండి. కొందరికి శక్తి యొక్క సహయోగాన్ని ఇవ్వండి, శక్తి యొక్క వైబ్రేషన్లను ఇవ్వండి, కొందరికి ఏదైనా గుణం యొక్క కానుకను ఇవ్వండి. నోటితో చెప్పి ఇవ్వటం

కాదు కానీ మీ ముఖము మరియు నడవడిక ద్వారా ఇవ్వండి. ఒకవేళ ఏదైనా గుణము లేక శక్తి ఇమర్జ్ అవ్వకపోయినా సరే, కనీసం తక్కువలో తక్కువ చిన్న కానుకనైనా ఇవ్వండి, అది ఏ కానుక? శుభ భావన మరియు శుభ కామన యొక్క కానుక. వీరు నా చాలా కాలం తర్వాత కలిసిన సోదరుడు లేక సోదరి అన్న శుభ కామనను పెట్టుకోండి. చాలా కాలం తర్వాత కలిసినవారు అని అనుకున్నట్లయితే అశుభ భావన నుండి శుభ భావనగా మారిపోతుంది. ఈ సోదరుడు లేక సోదరిది కూడా ఎగిరే కళ పాత్రగా అయిపోవాలి. దీని కొరకు సహయోగాన్ని లేక శుభ భావనను అందించండి. చాలామంది పిల్లలు అంటారు - మేము ఇస్తాము కానీ వారు తీసుకోరు. సరే అయితే, శుభ భావనను తీసుకోరు, వారు అయితే ఏదో ఒకటి ఇస్తారు కదా. వారు అశుభమైన మాటలను మాట్లాడుతారు, అశుభమైన వైబ్రేషన్లను ఇస్తారు, అశుభమైన నడవడికను నడుస్తారు కానీ మీరు ఎవరు? మీ కర్తవ్యము ఏమిటి? విశ్వ పరివర్తకులేనా? మీ వ్యాపారము ఏమిటి? విశ్వ పరివర్తకులు కదా! మరి విశ్వాన్ని పరివర్తన చెయ్యగలరు కానీ ఒకవేళ వారు తప్పుడు మాటలను మాట్లాడితే, తప్పుడు నడవడికను చూపిస్తే, దానిని పరివర్తన చెయ్యలేరా? దానిని పాజిటివ్ రూపములోకి పరివర్తన చెయ్యలేరా? నెగెటివ్ ను నెగెటివ్ గానే తీసుకుంటారా, నెగెటివ్ ను పాజిటివ్ లోకి పరివర్తన చేసి మీరు ప్రతి ఒక్కరికీ శుభ భావన, శుభ కామనలనే కానుకను ఇస్తారా? శుభ భావనల స్టాక్ ను సదా జమ చేసి పెట్టుకోండి. మీరు ఇవ్వండి. పరివర్తన చెయ్యండి. అప్పుడు విశ్వ పరివర్తకులు అన్న మీ టైటిల్ ప్రాక్టికల్ గా ఉపయోగపడుతూ ఉంటుంది. మరియు ఇది పక్కాగా అర్థం చేసుకోండి - ఎవరైతే సదా ప్రతి ఒక్కరినీ పరివర్తన చేసి తమ విశ్వ పరివర్తక కార్యాన్ని సాకారములోకి తీసుకువస్తారో, వారే సాకార రూపములో 21 జన్మలు గ్యారంటీగా రాజ్యాధికారులుగా అవుతారు. సింహాసనంపై ఒక్కసారే కూర్చున్నా కానీ, ప్రతి జన్మలోనూ రాజ్య పరివారములో, రాజ్యాధికారీ ఆత్మల సమీప సంబంధములో ఉంటారు. కనుక విశ్వ పరివర్తకులే విశ్వ రాజ్యాధికారులుగా అవుతారు. అందుకే సదా మీ ఈ కర్తవ్యాన్ని గుర్తుంచుకోండి - నా కర్తవ్యమే పరివర్తన చెయ్యటము. దాత యొక్క పిల్లలు కావున దాతగా అయ్యి ఇస్తూ వెళ్ళండి, అప్పుడే భవిష్యత్తులో చేతితో ఎవరికీ ఇవ్వరు కానీ సదా మీ రాజ్యములో ప్రతి ఆత్మ నిండుగా ఉంటారు, ఇది ఈ సమయములోని దాత అయినందుకు ప్రారబ్ధము. అందుకే - వీరు ఇది చేసారు, వీరు ఇన్ని సార్లు చేసారు అని లెక్క పెట్టుకోకండి, మాస్టర్ దాతగా అయ్యి కానుకలను ఇస్తూ వెళ్ళండి. మరియు ఏ గ్రీటింగ్స్ ను ఇస్తారు? చూడండి, ఎవరికైనా ఎవరి ద్వారానైనా ఏదైనా ప్రాప్తి లభిస్తుంది కదా, అప్పుడు వారి నోటి నుండి, మనసు నుండి మీకు అభినందనలు అని అంటారు, అలాగే ఒకరికొకరు సంతోషాన్ని పంచిపెట్టుకున్నప్పుడు కూడా అభినందనలు అని అంటారు. ఉత్సవాలను జరుపుకున్నప్పుడు శుభాకాంక్షలను తెలియజేసుకుంటారు. అలా మీ ఎదురుగా ఎవరు వచ్చినా కానీ - మీ నోటితో ఎటువంటి మాటలను మాట్లాడండంటే, సంకల్పాలలో ఎటువంటి శ్రేష్ఠ సంకల్పాలు ఉండాలంటే, ఎవరు మిమ్మల్ని కలిసినా కానీ వారు అన్ని వేళలా మనస్ఫూర్తిగా అభినందనలను మరియు ఆశీర్వాదాలను తప్పకుండా ఇవ్వాలి. కనుక సదా - వారి మనసు నుండి, నోటి నుండి అభినందనలు మరియు ఆశీర్వాదాలు వెలువడేటట్లుగా మీరు అటువంటి మాటలను మాట్లాడండి. అభినందనలకు యోగ్యముగా లేని మాటలను మాట్లాడకండి. ఒక్కొక్క మాట రత్నములా ఉండాలి. సాధారణ మాటలు ఉండకూడదు. బాప్ దాదా ఇప్పటివరకు రిజల్టులో దీనిని చూసారు, రేపైతే మారిపోతుంది కానీ ఇప్పటివరకు చూసినదానిలో మాటలలో ఏదైతే మర్యాద మరియు స్నేహము ఉండాలో, ఆ స్నేహము కూడా తగ్గిపోతుంది మరియు మర్యాద కూడా తగ్గిపోతుంది. అందుకే రత్నాల వంటి మాటలను మాట్లాడండి. మీరు స్వయం వజ్రతుల్యమైనవారు కావున మీ ప్రతి మాట రత్న సమానంగా ఉండాలి. అంతటి విలువైనదిగా ఉండాలి. సాధారణంగానూ ఉండకూడదు, వ్యర్థంగానూ ఉండకూడదు. మరియు అప్పుడప్పుడు బాప్ దాదా చూస్తూ ఉంటారు, రిజల్టును వినిపించమంటారా, ఎందుకంటే 12 గంటల తరువాత అన్నింటినీ సమాప్తం చేయాలి కదా! బాప్ దాదా ఇది కూడా చూసారు - కొంతమంది పిల్లలు చిన్న విషయాన్ని చాలా విస్తారము చేస్తారు. దీని వలన ఏమవుతుందంటే - ఎక్కువగా మాట్లాడినప్పుడు, ఎలా అయితే వృక్షము బాగా విస్తారమైనప్పుడు అందులో బీజము దాగిపోతుంది కదా, అలా అర్థం చేయించేందుకు మేము విస్తారము చేస్తున్నాము అని వారు అనుకుంటారు కానీ విస్తారములో మీరు ఒక విషయాన్ని అర్థం చేయించాలనుకుంటారు కదా, దాని సారము దాగిపోతుంది. అంతేకాక మాటలకు అనగా వాణికి కూడా శక్తి ఉంటుంది. వ్యర్థమైన మాటలు మాట్లాడినప్పుడు వాణి యొక్క శక్తి తగ్గిపోతుంది. ఎక్కువగా మాట్లాడేవారికి బుద్ధి యొక్క శక్తి కూడా తగ్గిపోతుంది. 'షార్ట్ మరియు స్వీట్' (క్లుప్తంగా మరియు మధురంగా) - ఈ రెండు పదాలను గుర్తుంచుకోండి. ఇతరులు ఎవరైనా వినిపిస్తారు కదా, అప్పుడు నాకు అంత వినే సమయము లేదు అని వారితో అంటారు కానీ ఎప్పుడైతే స్వయం వినిపిస్తారో, అప్పుడు సమయాన్నే మర్చిపోతారు. అందుకే మీ ఖజానాల స్టాక్ ను జమ చేసుకోండి. సంకల్పాల ఖజానాను జమ చేసుకోండి, మాటల ఖజానాను జమ చేసుకోండి, శక్తుల ఖజానాను జమ చేసుకోండి, సమయపు ఖజానాను జమ చేసుకోండి, గుణాల ఖజానాను జమ చేసుకోండి. ప్రతిరోజు రాత్రి మీ ఈ ఖజానాల పొదుపు

ఖాతాను చెక్ చేసుకోండి. ఎన్ని సంకల్పాలను వేస్ట్ (వ్యర్థము) కు బదులుగా బెస్ట్ (సమర్థ) ఖాతాలో జమ చేసుకున్నాను? ఎంత సమయాన్ని బెస్ట్ ఖాతాలో జమ చేసుకున్నాను? గుణాలు మరియు శక్తుల ద్వారా శ్రేష్ఠ కార్యాలను చేసానా? గుణాలను కార్యంలో ఉపయోగించానా? శక్తులను కార్యంలో ఉపయోగించానా? జమ చేసుకోవటము అంటే ఇదే. కనుక అందరూ సంకల్పాలు, సమయము, గుణాలు, శక్తులు, వీటి ఖాతాను ప్రతిరోజు రాత్రి చెక్ చేసుకోండి. ఆ తర్వాత టోటల్ చేయండి, పొదుపు ఖాతాలో ఎంత జమ అయ్యింది? ఈ పొదుపే స్వయానికి కూడా సహయోగాన్ని ఇస్తూ ఉంటుంది మరియు ఇతరులకు కూడా ఇస్తుంది. మరి ఏం చెయ్యాలో అర్థమైందా? అందరూ అడుగుతారు కదా ఏం చెయ్యాలి అని. మరి ఇప్పుడు ఇది చెయ్యాలి. గ్రీటింగ్స్ కూడా తీసుకోవాలి, కానుకలను కూడా ఇవ్వాలి, జమ కూడా చేసుకోవాలి మరియు శ్రమించడాన్ని విడిచిపెట్టాలి. ఎప్పుడైతే పొదుపుపై అటెన్షన్ పెడతారో, అప్పుడు శ్రమించాల్సిన అవసరము ఉండదు. శ్రమ నుండి ముక్తులయ్యే సంవత్సరాన్ని ఘనంగా జరుపుకోండి. వ్యర్థము మరియు నెగెటివ్ నుండి ముక్తులయ్యే సంవత్సరాన్ని జరుపుకోండి. బాప్ దాదా ముక్తి సంవత్సరము యొక్క రిజల్టును ఇప్పుడు అడగటం లేదు, బాప్ దాదాకు గుర్తుంది. తర్వాత రిజల్టు అడుగుతారు - ఎంతమంది ముక్తి సంవత్సరాన్ని జరుపుకున్నారు లేక ఎన్ని నెలలు జరుపుకున్నారు? 6 నెలలు జరుపుకున్నారా, సగం జరుపుకున్నారా, పూర్తిగా జరుపుకున్నారా - ఈ లెక్కనంతటినీ తీసుకుంటారు. అచ్ఛా.

నలువైపులా కల అతి స్నేహీ సమీప బ్రాహ్మణ ఆత్మలకు నవ యుగ రచయిత యొక్క అభినందనలు, అభినందనలు, అభినందనలు. ఇది వీడ్కోలు మరియు అభినందనల క్షణము. ఇది సంగమము. పాత సంవత్సరానికి వీడ్కోలు, పాత సంవత్సరముతోపాటు పాత విషయాలు, పాత సమస్యలు, పాత సంస్కారాలు అన్నింటికీ వీడ్కోలు మరియు కొత్త ఉల్లాస-ఉత్సాహాలతో సంపన్నమైన సంవత్సరానికి శుభాకాంక్షలతో పాటు అభినందనలు కూడా. ఈ సంవత్సరాన్ని సదా శ్రమ నుండి ముక్తులయ్యే సంవత్సరముగా జరుపుకోవాలి. ఈ సంవత్సరాన్ని సదా స్వయానికి మరియు సర్వులకు నిర్విఘ్న భవ వరదానముతో జరుపుకోవాలి. సదా విజయము మా జన్మసిద్ధ అధికారము అన్న ఈ నిశ్చయము మరియు నషాను సదా ప్రతి కర్మ చేస్తూ కూడా ఇమర్జ్ రూపంలో పెట్టుకునే సంవత్సరముగా ఈ సంవత్సరాన్ని జరుపుకోవాలి. ఈ సంవత్సరములో ప్రతి ఒక్కరూ బాప్ దాదా మరియు దాదీల నుండి నంబరువన్ లోకి వెళ్ళే బహుమతిని లేక కానుకను తీసుకోవాలి, దీని కొరకు విదేశీయులు మరియు భారతవాసులు అందరూ నంబరువన్ యొక్క నిశ్చయాన్ని పెట్టుకుని ముందుకు వెళ్ళాలి మరియు ఇతరులను తీసుకువెళ్ళాలి. మరి అందరికీ చాలా చాలా ప్రియస్మృతుల సహితంగా అన్ని రకాలుగా, మనసా, వాచా, అన్ని రూపాలతో బాప్ దాదా పదమాల రెట్ల శుభాకాంక్షలను ఇస్తున్నారు. ఇప్పుడు ఒక్క క్షణము అందరూ శక్తిశాలీ సంకల్పముతో, దృఢతతో పాత వస్తువులకు, పాత సంవత్సరానికి, పాత విషయాలకు సదా కాలము కొరకు వీడ్కోలు ఇవ్వండి. ఒక్క క్షణము కొరకు అందరూ దృఢతయే సఫలత అన్న ఈ దృఢ సంకల్పములో స్థితులైపోండి. అచ్ఛా - ఓం శాంతి.

వరదానము:- టెన్షన్ తో వ్యాకులపడుతూ, దుఃఖితులుగా ఉన్న ఆత్మలకు ధైర్యాన్ని ఇచ్చి ముందుకు తీసుకువెళ్ళే మాస్టర్ దయార్ద్ర హృదయ భవ

వర్తమాన సమయములో చాలామంది ఆత్మలు లోపల టెన్షన్ తో దుఃఖితులై వ్యాకులపడుతున్నారు, పాపం వారిలో ముందుకు వెళ్ళే ధైర్యము లేదు. మీరు వారికి ధైర్యాన్ని ఇవ్వండి. ఎలాగైతే ఎవరికైనా కాలు లేకపోతే వారికి చెక్కతో కాలును తయారుచేసి ఇస్తే వారు నడవటం మొదలుపెడతారో, అలా మీరు వారికి ధైర్యమనే కాలును ఇవ్వండి ఎందుకంటే అజ్ఞానీ పిల్లల లోపల ఎటువంటి పరిస్థితి ఉంది అనేది బాప్ దాదా చూస్తున్నారు. బయట షో అయితే చాలా బాగా, టిప్ టాప్ గా ఉంటుంది కానీ లోపల చాలా దుఃఖితులుగా ఉన్నారు, అందుకే మాస్టర్ దయార్ద్ర హృదయులుగా అవ్వండి.

స్లోగన్:- నిర్మానులుగా అవ్వండి, కోమలంగా కాదు, నిర్మానతయే మహానత.

సూచన:- ఈ రోజు నెలలోని మూడవ ఆదివారము, అంతర్జాతీయ యోగ దివసము, బ్రహ్మా వత్సలందరూ సంగఠిత రూపములో సాయంత్రము 6.30 నుండి 7.30 గంటల వరకు విశేషంగా తమ లైట్-మైట్ స్వరూపములో స్థితులై జ్ఞాన సూర్యుడైన తండ్రి కిరణాల కింద కూర్చుని మొత్తం గ్లోబ్ కు శాంతి, శక్తి మరియు పవిత్రతల సకాష్ ను ఇచ్చే సేవ చెయ్యాలి.